ఖానాపూర్ : గీతకార్మికులకు బీమా పథకంపై వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇసుక పడుతున్న మండల అధ్యక్షుడు కందుకూరి రమేశ్, నాయకులు

దస్తురాబాద్ : భూత్కూర్ గ్రామంలో ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

ప్రజలకు సేవకుడిగా పని చేస్తా

- ఖానాపూర్ అభివృద్ధి బాధ్యత నాది
- నన్ను ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్
- కడెంలో ప్రచారం

పెంబి : పస్పులలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కడెం, నవంబర్ 14 : ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ అండదండలతో ఖానాపూర్ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని కొత్తమద్దిపడగ, ధర్మాజిపేట, కన్నాపూర్, కొండుకూర్, పాండ్వాపూర్, అంబారిపేట, నవాబుపేట, లక్ష్మీపూర్, కల్లెడ, గ్రామాల్లో పర్యటించారు. జాన్సన్‌నాయక్‌కు మహిళలు మంగళ హారులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి ఊరేగింపు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. తనను గెలిపిస్తే ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని, ఖానాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ప్రధానంగా కడెం ప్రాజెక్టు పరిస్థితిని సీఎం, కేటీఆర్‌ల దృష్టికి తీసుకెళ్లానని, ఎన్నికల అనంతరం ప్రాజెక్టు మరమ్మతు చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. సర్పంచ్‌లు జడ రాజమణిఇందూర్, ఓర్సు వెంకటేశ్, గోళ్ల వేణు గోపాల్, కొప్పుల లక్ష్మీ లచ్చన్న, పిన్నం మల్లప్ప మల్లేశ్, విజయ రాజన్న, ఎంబడి లావణ్య తిరుపతి, బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రాజేశ్వర్‌గౌడ్, మండల అధ్యక్షుడు జొన్నల చంద్ర శేఖర్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు నల్ల జీవన్‌రెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు రఫీక్ హైమద్, ఆత్మ చైర్మన్ కానూరి సతీశ్, నాయకులు స్టీఫెన్, ఆకుల లచ్చన్న, కోల నరేశ్, కొప్పుల లచ్చన్న, పిన్నం మల్లేశ్, రాజిరెడ్డి, కరుణాకర్, వెంకటేశం, భూత్కూర్ మల్లేశ్, ముల్కల్ల రమేశ్, దాసండ్ల లక్ష్మీనారాయ ణ, కిషన్, సురేందర్, సన్నీ, తిరుపతిరెడ్డి, అయా గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడికి పట్టం కట్టాలి

ఖానాపూర్, నవంబర్ 14 : ఖానాపూర్ నియోజకవర్గ అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్‌ను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మంగళవారం రెండు, ఏడో వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేండ్లకు ముందు.. పదేండ్ల తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రజలు గమనించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ రాజేందర్, నాయకులు ద్యావతి రాజేశ్వర్, బక్క శెట్టి కిశోర్, గుగ్లిళ్ల రాజేందర్, జన్నారపు శంకర్, ప్రదీప్, మహేశ్, కిశోర్, చింటూ, లక్ష్మణ్, మల్లేశ్, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

10వ వార్డులో..

ఖానాపూర్ టౌన్, నవంబర్ 14 : 10వ వార్డులో నాయకులతో కలిసి కౌన్సిలర్ తొంటి శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి జాన్సన్ నాయక్‌ను గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

రాజూరాలో..

ఖానాపూర్ రూరల్, నవంబర్ 14: రాజూరా గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. పల్లెల్లో జరిగిన అభివృద్ధిపై ప్రజలు ఆలోచన చేసి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పెంబి జడ్పీటీసీ జానుబాయి, చిన్నం రవి, పులివేని సత్యనారాయణ, లింగన్న, పెద్దిరాజు, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖానాపూర్‌రూరల్ : రాజూరా గ్రామంలో పథకాలను ఓటరుకు వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పస్పులలో..

పెంబి, నవంబర్ 14 : పస్పుల గ్రామంలో ఇంటింటా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకే ఓటు వేసి జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బడుగు మల్లేశ్ బీఆర్ఎస్ నాయకులు ధర్మేందర్, సైఫ్ అలీ, షారూఖ్‌ఖాన్, రియాజ్, సాయివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌లో..

ఉట్నూర్, నవంబర్ 14 : ఉట్నూర్‌లోని పలు కాలనీల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కరపత్రాలను అందజేశారు. మూడోసారి కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టి రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తారని పేర్కొన్నారు. నాయకులు ఆశన్న, మల్లన్న తదితరులున్నారు.

ఉట్నూర్ మండలంలో..

ఉట్నూర్ రూరల్, నవంబర్ 14: మండలం లోని వేణునగర్‌లో గ్రామంలో డీసీసీబీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ సీనియర్ నాయకుడు మర్సుకోల తిరుపతి తో కలిసి ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. లక్కారం ఉప సర్పంచ్ కోల సత్తన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కందుకూరి రమేశ్, ప్రధాన కార్యదర్శి సెడ్మకి సీతారాం, భక్తు రాజన్న, ఎండీ మక్బుల్, రంజనాబాయి, బబిత, భూమన్న, బలవంత్, ఆశన్న, కేశవ్, గంగేశ్వర్, దూట మహేందర్, సాజిత్ సిద్ధిఖీ, గంగరాజు, మల్లయ్య, మనోహర్, గవాస్కర్, వసంత్ ఉన్నారు. బిర్సాయిపేట్ గ్రామంలో నాయకులు ఎన్నిక ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని విన్నవించారు. కొత్త గూడ గ్రామంలో కారు గుర్తుకు ఓటు వేయాలని నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నాయకులు తుడుం ప్రశాంత్, మోహన్ నాయక్, శ్రీనివాస్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల మాటలను నమ్మవద్దు

దస్తురాబాద్, నవంబర్ 14 : ప్రతిపక్షాల మాటలను ప్రజలు నమ్మవద్దని ప్రజాప్రతి నిధులు, నాయకులు పేర్కొన్నారు. భూత్కూర్, రేపోజిపేట మంగళవారం బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వ హించారు. ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

జాన్సన్ నాయక్‌ను గెలిపించండి

- ఎమ్మెల్యే దండే విఠల్, సీనియర్ నాయకుడు సముద్రాల వేణు గోపాలా చారి

దస్తురాబాద్, నవంబర్ 14 : ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ సముద్రాల వేణు గోపాలా చారి కోరారు. మండలంలోని రేపోజిపేట గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, మహిళలతో మాట్లాడారు.

కేటీఆర్ సభను విజయవంతం చేయండి

ఈ నెల 17న జన్నారంలో నిర్వహించనున్న బహిరం సభలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పాల్గొంటారని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ సముద్రాల వేణు గోపాలా చారి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పైడిపెల్లి రవీందర్ రావు పేర్కొన్నారు.మండలంలోని చెన్నూర్ గ్రామంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులతో జన సమీకరణపై వారు సమావేశం నిర్వహించారు. మండలం నుంచి దాదాపు 8 వేల మందిని తరలించాలన్నారు. కేటీఆర్ బహిరంగ సభను సమష్టిగా అందరూ కలిసి చేసి విజయవంతం చేయాలని పేర్కొన్నారు. సమన్వయంగా ఉండి క్షేత్ర స్థాయిలో కష్టపడి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సింగరి కిషన్, వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి ఐలయ్య యాదవ్, రాజ నర్సయ్య, గ్రామాల అధ్యక్షులు, నాయకులు రామడుగు రామేశ్ రావు, సంతపురి శ్రీనివాస్, నిమ్మతోట శివయ్య, లక్ష్మీరాజం, సుధాకర్, శరత్ రెడ్డి, శ్రీనివాస్, బొమ్మెన గోపి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

దస్తురాబాద్,నవంబర్ 14 : వరి కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని సహకార సంఘం మేనేజర్ రాజేశ్వర్‌రావు సూచించారు. మున్యాల, చెన్నూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. సీఈవో రాజేందర్,సిబ్బంది రాజన్న, రఘు, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

కడెం, నవంబర్ 14 : ధర్మాజీపేట గ్రామానికి చెందిన మూల సొజన్యకు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కాగా, దవాఖానలో చికిత్స పొందుతున్నది. కడెం యువకులు ఆమె తలకు ఆపరేషన్ కోసం రూ. 17 లక్షల వరకు ఖర్చు అవుతుండడంతో పేద కుటుంబానికి అండగా నిలవాలని కడెం మండలంలో చందాలు పోగు చేశారు. ఈ చందా డబ్బులు రూ. 12200 జమా చేసి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన యువకులు చందు, ఫారూఖ్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ ఓటరు స్లిప్‌లను అందించాలి

దస్తురాబాద్ : వివరాలను తెలుసుకుంటున్న గోపాల్ కృష్ణన్

నిర్మల్ టౌన్, నవంబర్ 14 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి నియోజకవర్గంలో అర్హులైన ఓటర్లందరికీ ఓటరు స్లిప్‌లను అందించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంయుక్త అధికారి సర్ఫరాజ్ అహ్మద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్మల్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వీసీలో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, ఎన్ని కల సెల్ అధికారులు నదీం, శ్రీనివాస్, వేణు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సర్ఫ రాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ, వెబ్‌కాస్టింగ్, ఓటరు స్లిప్‌ల పంపిణీ, తదితర అంశాలపై జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు సివిజిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, వాటిలో పరిష్కరమయ్యే సంఖ్య, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

దస్తురాబాద్, నవంబర్ 14 : మండలంలో ఖానాపూర్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు గోపాల్ కృష్ణన్ పర్యటించారు. మున్యాల, మున్యాల తండా గ్రామాల్లోని 147, 148, 149, 150 పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ ఎండీ జాకీర్, ఎంపీవో అనిల్ కుమార్, ఆర్ఐ గంగన్న, ఏఈవోలు తిరుపతి, కిరణ్, కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.